భూపాలపల్లి అదనపు ఎస్పీగా నరేశ్‌కుమార్

ఎస్పీకి మొక్క అందజేస్తున్న ఏఎస్పీ

భూపాలపల్లి రూరల్, మే 31 : భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీగా ఏ నరేశ్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరేను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీకి ఎస్పీ కిరణ్ ఖరే శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల రక్షణ కోసం సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ సూచించారు.

స్కాలర్‌షిప్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లి రూరల్, మే 31 : చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ద్వారా విదేశీ విశ్వవిద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యను అభ్యసిస్తూ ఉపకార వేతనం పొందడం కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అర్హులైన మైనారిటీ అభ్యర్థులు జూలై 30వ తేదీ సాయంత్రం 5గంటల లోపు www.telanganaepass.cgg.gov.in ఆన్‌లైన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాల కోసం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

గణపురం, మే 31 : రైతులకు నకిలీ, నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రేఖ అశోక్, మండల వ్యవసాయ అధికారి ఐలయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్, విత్తన విక్రయ దుకాణాల్లో పోలీసులు, వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో పత్తి విత్తనాల నిల్వలు, విత్తన కంపెనీలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. లూజ్, అనుమతి లేని విత్తనాలను విక్రయిస్తే కేసులు నమోదు చేయడంతోపాటు లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.

నరేశ్‌కు సన్మానం

మలహార్, మే 31 : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన జీపీవో పరీక్షలో నరేశ్ రాష్ట్ర స్థాయిలో నలభైరెండో ర్యాంకు సాధించాడు. మల్హర్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న నరేశ్ జీపీవో పరీక్షలో రాష్టస్థాయిలో నలభైరెండో ర్యాంకు, జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించినందుకు తహసీల్దార్ రవి, సిబ్బంది శాలువాతో సన్మానించారు.

జీపీ కార్మికులకు సన్మానం

మహదేవపూర్ (కాళేశ్వరం), మే 31 : మండలంలోని కాళేశ్వరంలో నిర్వహించిన సరస్వతీ పుష్కరాల్లో విధులు నిర్వర్తించిన జీపీ కార్మికులను గ్రామానికి చెందిన చెమ్మల సుధీర్ శనివారం జీపీ కార్యాలయ ఆవరణలో ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి నిత్యావసర సరుకులు అందజేశారు. పుష్కరాలకు లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో గ్రామంలో పేరుకున్న చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రపరిచిన జీపీ కార్మికుల సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

విశ్రాంత జీవితం ప్రశాంతంగా సాగాలి

గోవిందరావుపేట, మే 31 : ఉద్యోగ విరమణ పొందిన ఎంపీడీవో గార్లపాటి జవహర్‌రెడ్డి విశ్రాంత జీవితం ప్రశాంతంగా సాగాలని మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు నర్సింహనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని పీఎస్సార్ గార్డెన్‌లో శనివారం ఎంపీడీవోకు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. పలువురు అధికారులు, ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు ఆయనను ఘనంగా సన్మానించారు.

అంగన్‌వాడీ టీచర్లకు సన్మానం..

కాటారం, మే 31 : మండలంలోని ఐసీడీఎస్ కాటారం సెక్టార్ పరిధిలోని గారేపల్లి-2 సెంటర్ అంగన్‌వాడీ టీచర్ కుడుదుల అమ్మక్క, కాటారం సెంటర్ అంగన్‌వాడీ టీచర్ వేదాంతం అమృతరాణి ఉద్యోగ విరమణ పొందగా ఆత్మీయ సన్మాన వేడుక నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీడీపీవో రాధిక హాజరై మాట్లాడారు. కొన్ని దశాబ్దాలుగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలకు సేవలందించిన టీచర్లు అభినందనీయులన్నారు. తోటి అంగన్‌వాడీ టీచర్లు, ఆయా సెంటర్ల ఆయాలు అమ్మక్క, అమృతరాణిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏడబ్యూటీలు, ఏడబ్ల్యూహెచ్‌లు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

కాటారం, మే 31 : మండలంలోని రేగులగూడెం, ఇబ్రహీంపల్లి, కాటారం జీపీల పరిధిలో అసైన్డ్, లావణీపట్టా భూముల్లో అక్రమంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అత్కూరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో శనివారం శ్రీకాంత్ పలువురు ప్రజాసంఘాల నేతలతో కలిసి మాట్లాడారు. అక్రమ ఇళ్ల నిర్మాణాలపై అధికారులు నామమాత్రంగా నోటీసులిచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించకుంటే ఆందోళనలు చేపడతామన్నారు.

మృతుడి కుటుంబానికి మంత్రి పరామర్శ

గణపురం, మే 31 : మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన అడ్డూరి కిషన్‌రావు ఇటీవల మృతి చెందాడు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, పోనగంటి మల్లాల్‌రావు, మార్నేని ఉపేందర్‌రావు ఉన్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

చిట్యాల, మే 31 : మండలంలోని అందుకుతండా గ్రామ శివారు ఒంటిప్పతండా గ్రామానికి చెందిన బానోత్ తిరోజ(35) పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ శనివారం ఎంజీఎంలో మృతి చెందింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. ఒంటిప్పతండా గ్రామానికి చెందిన తిరోజ చిన్న తమ్ముడు తిరుపతి వివాహం బుధవారం గ్రామంలోనే జరుగడంతో భార్యాభర్తలు కలిసి వెళ్లారు. గురువారం మంచిర్యాల జిల్లా మందమర్రి మామిడిగూడతండాలో తిరుపతి రిసెప్షన్‌కు భార్యభర్తలు వెళ్లారు. అక్కడ ఇద్దరి మధ్య గొడవ జరుగడంతో భర్త రవి అలిగి ఒంటిప్పతండాకు వచ్చాడు. అనంతరం తిరోజ కూడా శుక్రవారం ఇంటికి వచ్చింది. భర్త ఇంటి వద్ద లేకపోవడంతో ఇంటికి వచ్చిన అనంతరం తిడతాడనే భయంతో పురుగుల మందు తాగింది. గ్రామస్తులు ఆమెను చిట్యాల సివిల్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎంజీఎంకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతిరాలి పెద్ద తమ్ముడు ఇస్లావత్ సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావన్‌కుమార్ తెలిపారు.

పాము కాటుతో మహిళ మృతి

సారక్క(ఫైల్)

మహాముత్తారం, మే 31 : పాముకాటుతో మహిళ మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోణంపేట గ్రామానికి చెందిన మడప సారక్క(44)అనే వివాహిత శుక్రవారం రాత్రి పశువుల కొట్టంలో పశువులను చూడడానికి వెళ్లగా సారక్కను పాము కాటు వేసింది. అది గమనించని సారక్క రాత్రి సమయం వరకు శరీరంలో మార్పు రావడంతో ఓ ప్రైవేట్ వైద్యుని దగ్గరికి వెళ్లారు. వైద్యుడు సూచన మేరకు కుటుంబ సభ్యులు భూపాలపల్లి ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి పాము కాటుతో మృతి చెందినట్లు నిర్ధారించారు.

అధికారుల పనితీరు భేష్

- సమన్వయంతోనే సరస్వతీ పుష్కరాలు విజయవంతం
- అభినందన సభలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

విధులు నిర్వర్తించిన జిల్లా అధికారులతో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

భూపాలపల్లి రూరల్, మే 31 : అధికారులు సమగ్ర కార్యాచరణతో నిర్విరామంగా కృషి చేయడం వల్ల సరస్వతీ పుష్కరాలు విజయవంతమయ్యాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్‌లో కలెక్టర్ రాహుల్‌శర్మ అధ్యక్షతన జరిగిన సరస్వతీ పుష్కరాలు అభినందన సభ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పుష్కరాలలో జిల్లా యంత్రాంగం 12రోజులు 24గంటలు నిర్విరామంగా కష్టపడ్డారని తెలిపారు. పుష్కరాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం రూ.40కోట్లు కేటాయించిందన్నారు. పుష్కరాల నిర్వహణ అంత తేలిక కాదని, సుమారు 30లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారని తెలిపారు. ఈ పుష్కరాల ద్వారా ఆర్టీసీకి సుమారు రూ.10కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా నిర్వహించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. కాళేశ్వరానికి వెళ్లే జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలో కాళేశ్వరం, ఇతర ప్రాంతాల్లో కొత్త బస్సు డిపోల నిర్మాణానికి శ్రీకారం చుడతామని తెలిపారు. పుష్కరాల సమయంలో ప్రమాదంలో మరణించిన కొమరవెల్లి గ్రామస్తులకు రూ.లక్ష ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అలాగే వడదెబ్బకు గురై మరణించిన పారిశుధ్య కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అనంతరం పుష్కరాల విధులు నిర్వర్తించిన జిల్లా అధికారులను, సిబ్బందిని శాలువా, మెమెంటోతో అభినందించా రు. కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఎస్పీ కిరణ్‌ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఆర్టీసీ వరంగల్ ఆర్ఎం విజయభాను, ఆర్డీవో రవి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రేగొండ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎస్ఆర్

రేగొండ, మే 31 : రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో వరంగల్ వ్యవసాయ పరిశోధన కేంద్రం వారి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం ఏడీఆర్ డాక్టర్ ఉమారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యకమంలో ఎమ్మెల్యే జీఎస్ఆర్ పాల్గొని మాట్లాడారు. రైతులు శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు ఉమారెడ్డి, జిల్లా వ్యవసాయ ఆధికారి వీరూనాయక్, ఏడీఏ రమేశ్, ఏఎంసీ చైర్మన్ కిష్టయ్య, పీపీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞాన్‌రావు, తహసీల్దార్ స్వేత, ఏవోలు పెద్ది వాసుదేవారెడ్డి, సారయ్య, ఏఈవోలు మౌనిక, గోవర్ధన్ పాల్గొన్నారు.

క్రీడలతో నాయకత్వ లక్షణాలు..

చిట్యాల : క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ అన్నారు. శనివారం చిట్యాల మండల కేంద్రంలోని పీఏసీఎస్ మైదానంలో బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించారు. సరదాగా క్రీడాకారులతో బాల్‌బ్యాడ్మింటన్ ఆడి ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రామ్‌నర్సింహారెడ్డి, చిట్యాల ఏఎంసీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, బుర్ర లక్ష్మణ్‌గౌడ్, గడ్డం కొమురయ్య పాల్గొన్నారు.

ఎస్పీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ శబరీష్

ములుగు, మే31 (నమస్తేతెలంగాణ) : ప్రభుత్వ నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఎనిమిది మంది మావోయిస్టులు శనివారం ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ ఎదుట లొంగిపోయారు. ఈ మేరకు శనివారం ఎస్పీ ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్రలకు చెందిన ఎనిమిది మంది మావోయిస్టులు లొంగిపోయారని, వారికి ప్రభుత్వ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25వేల ఆర్థిక సాయాన్ని అందించినట్లు తెలిపారు. లొంగిపోయిన వారిలో డివిజన్ కమిటీ సభ్యుడు దొర్పెట్టి మిర్గు, ఏరియా కమిటీ సభ్యురాలు మడవి టిడో, ఏరియా కమిటీ సభ్యుడు మిడియం బీమాతోపాటు పార్టీ సభ్యులు ఉయిక అనిత, మడకం కమలేశ్, సోయం భీమే, మడవి మడక, మడవి ఇడుమలు ఉన్నట్లు తెలిపారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోవాలని ఆయన సూచించారు. సమావేశంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, డీఎస్పీ రవీందర్, సీఐ శ్రీనివాస్ ఉన్నారు.

చెరువు మధ్యలో వేస్తున్న రోడ్డును ఆపాలి

చెరువు మధ్యలో నుంచి వేస్తున్న బీటీ రోడ్డు

భూపాలపల్లి రూరల్, మే 31 : ఇరిగేషన్ అధికారులు చెరువు మధ్యలో నుంచి వేస్తున్న రోడ్డును వెంటనే ఆపి చెరువును కాపాడాలని భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు పుల్లూరి రామయ్యపల్లి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ పుల్లూరి రామయ్యపల్లి, 11వ వార్డు పెద్దకుంటపల్లి మధ్య కనెక్టింగ్ బీటీ రోడ్డు నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రజల సౌకర్యార్థం రూ.3.55 కోట్లు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, అధికారులు తమ ఇష్టానుసారంగా రోడ్డు రూట్ మార్చి డైరెక్ట్‌గా చెరువు మధ్యలో నుంచి రోడ్డు వేస్తున్నారని, ఇది ఏంటి అని ప్రశ్నించిన రైతులను బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. వర్షాలు పడితే పై నుంచివరద మొత్తం ఈ చెరువులోకి వస్తుందని, దీంతో రైతులకు నష్టం జరుగగుతుందన్నారు. ఒక వ్యక్తి పొలం రక్షణ కోసం చెరువు మధ్యలో నుంచి రోడ్డు వేస్తున్నారని అన్నారు. వెంటనే ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డును ఆపాలని రైతులు కోరారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

ఏటూరునాగారం, మే 31 : ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి వారు నాణ్యమైన విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలని యూటీఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. ఆ యూనియన్ ములుగు జిలా శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంతోపాటు, రామన్నగూడెం, పప్కాపురం, భూటారం, ఎక్కెల గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వాసం సాంబశివరావు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు, జిల్లా అధ్యక్షుడు పోడెం సమ్మయ్య మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ములుకాల వెంకటస్వామి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పత్రి కిరణ్, పోడెం ప్రసాద్, గుండం పురుషోత్తం, ఎస్ఎఫ్ఐ నాయకులు తోకల రవి, సీపీఎం నాయకులు ఎండీ దావూద్, ఉపాధ్యాయులు వేణు, నాగేశ్వరరావు, నర్సయ్య, చిట్టిబాబు, మధుసూదన్, వంశీ పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన అధికారులకు ఎస్పీ సన్మానం


ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సైలతో ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, మే 31 :ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. శనివారం పోలీస్‌శాఖలో 36ఏళ్లుగా సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్సై పల్నాటి సాంబయ్య, ఘనపురం పోలీస్ స్టేషన్ ఏఎస్సై పోరిక రతన్‌సింగ్‌లను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే ఘనంగా సత్కరించి, గృహోపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు. వారికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ ఏ నరేశ్‌కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు రత్నం, శ్రీకాంత్, కిరణ్, పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, విశ్రాంత ఏఎస్సైల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పొగాకు వాడకం మానుకోవాలి

జూనియర్ సివిల్ జడ్జి గుంటి జ్యోత్స్న

ములుగు రూరల్ : ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో

ములుగురూరల్, మే 31 : పొగాకు అలవాటు ఉన్న వారు వాటిని సేవించడం మానుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి గుంటి జ్యోత్స్న అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టులో ఆమె అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాలచారి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో ప్రపంచ పొగాకు నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు.

పొగాకు ఆరోగ్యానికి హానికరం

పొగాకు ఉత్పత్తులను వినియోగించడం ఆరోగ్యానికి హానికరమని డీఎంహెచ్‌వో గోపాల్‌రావు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో వరల్డ్ నో టోబాకో దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ దవాఖాన నుంచి బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ గుట్కా, తంబాకు, సిగరెట్, బీడీ వినియోగం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. అలవాటు ఉన్న వారు మానుకోవాలన్నారు. వైద్యాధికారులు శ్రీకాంత్, అన్వేష్, డెమో సంపత్, సిబ్బంది పాల్గొన్నారు.

వాజేడులో ర్యాలీ..

వాజేడు : ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం వైద్యాధికారి కొమరం మహేందర్ ఆధ్వర్యంలో వైద్యబృందం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో వైద్యాధికారి తరుణ్, హెచ్ఈవో పాయం వేణుగోపాలకృష్ణ, హెల్త్‌సూపర్‌వైజర్ కోటిరెడ్డి, హెల్త్‌అసిస్టెంట్లు తిరుపతి, చిన్నవెంకటేశ్వర్లు, శేఖర్, ఏఎన్ఎం ఛాయదేవి, సత్యనాగవేణి, రాజేశ్వరి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

భూపాలపల్లి జిల్లాలో 7.4 మి.మీ వర్షం

భూపాలపల్లి రూరల్, మే 31 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శనివారం ఉదయం 8గంటల వరకు 7.4మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైనట్లు జిల్లా వాతావరణశాఖ అధికారులు తెలిపారు. జిల్లా పరిధిలోని మహదేవపూర్ మండలంలో 10.6 మి.మీ, మహాముత్తారంలో 9 మి.మీ, కాటారంలో 10.2మి.మీ, మల్హర్‌లో 2.8మి.మీ, చిట్యాలలో 10.8మి.మీ, టేకుమట్లలో 14.4 మి.మీ, మొగుళ్లపల్లిలో 3.2మి,మీ, రేగొండలో 11.6మి.మీ, గణపురంలో 8.6మి.మీ, భూపాలపల్లి మండలంలో 1.2మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వారు తెలిపారు.

ఎమ్మెల్యే జీఎస్ఆర్‌కు కురుమ కులస్తుల వినతి

భూపాలపల్లి రూరల్, మే 31: భూపాలపల్లి పట్టణంలో బీరప్ప గుడి నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు శనివారం కురుమ సంఘం పట్టణ అధ్యక్షుడు కోరె కుమారస్వామి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ అధికారులతో మాట్లాడి స్థలం ఇప్పిస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కురుమ సంఘం పట్టణ ఉపాధ్యక్షులు కోరె రాంబాబు, కంకల మధు, కోశాధికారి కంచు రాజేందర్, సలహాదారులు బండి మల్లయ్య, బీరప్ప గుడి పూజారి కోరె సుధాకర్, కార్య నిర్వహణ కార్యదర్శి అమృత అశోక్, సభ్యులు పోతారాజు రాజయ్య, దొడ్డి వెంకటేశ్వర్లు, సాయిల్ల శేఖర్, ఏ మధుసూదన్ పాల్గొన్నారు.

పెద్దపల్లికి ఆర్టీసీ బస్సు నడపాలి

భూపాలపల్లి రూరల్, మే 31 : జిల్లా కేంద్రం నుంచి పెద్దపల్లికి ఆర్టీసీ బస్ నడపాలని కోరుతూ వరంగల్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ విజయభానుకు భూపాలపల్లి సింగరేణి పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కావూరి మారుతి మాట్లాడుతూ ఆర్‌జీ-3, అన్ని ఏరియాల నుంచి అనేక మంది సింగరేణి కార్మికులు భూపాలపల్లికి బదిలీ అవుతున్నారని తెలిపారు. వారందరికీ ఉపయోగపడే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని వరంగల్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌ను ఆయన కోరారు.

శిక్షణలో నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి

భూపాలపల్లి రూరల్, మే 31 : శిక్షణా కార్యక్రమంలో నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ అన్నారు. శనివారం సింగరేణి జీవీటీసీలో లైసెన్స్ సర్వేయర్లకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొంటున్న అభ్యర్థులకు ట్రైనింగ్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు శిక్షణా కార్యక్రమంలో నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి పాల్గొన్నారు.

పౌరహక్కులకు భంగం కలిగిస్తే చర్యలు

మొగుళ్లపల్లి, మే 31 : పౌరహక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్ఐ శివరామకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని కొర్కిశాల గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ గ్రామస్తులకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. రాజ్యాంగం కల్పించిన పౌరహక్కులకు భంగం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. ప్రజలు కుల, మత, జాతితో సంబంధం లేకుండా కలిసిమెలిసి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై జీ రాజేశం, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, చంద్రకాంత్, పరమేశ్ పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లో జీలుగ విత్తనాలు

వాజేడు, మే 31 : మండలకేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకర పరపతి సంఘం నందు వానకాలం సీజన్ దుక్కిలో వేసే జీలుగ, వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏవో ముంజ మహేశ్, సొసైటీ సీఈవో సోమసత్యనారాయణ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ జీలుగ 30కేజీల బస్తా రూ.2138లు, జనుము 50శాతం సబ్సిడీతో 40కేజీల బస్తా రూ.2510లు చెల్లించి కొనుగోలు చేయాలన్నారు. వరివిత్తనాలు ఆర్ఎన్ఆర్ 15048 రకం 25కేజీల బస్తా రూ.1075, కేఎన్ఎమ్ రకం 25కేజీల బస్తా రూ.1075, బీపీటీ 1638కి రూ.1137, ఎమ్టీయూ 1224 25కేజీల బస్తా రూ.1137, 1010 రకం 25కేజీల బస్తా రూ.960లు ఉందన్నారు. కార్యక్రమంలో సొసైటీ సీఈవో సోమసత్యనారాయణ, వడ్లూరి వరప్రసాద్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

మొగుళ్లపల్లి, మే 31 : మండలంలోని బంగ్లాపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కరాబ్ రజిత భర్త కరాబ్ యువరాజ్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు యువరాజ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

యువరాజ్ కుమారుడిని పరామర్శిస్తున్న నాగుర్ల

కాటారంలో బీఆర్ఎస్ నేతలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

కాటారం, మే 31 : ప్రజా సమస్యలపై పోరాటం చేసే ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. శనివారం కాటారం మండలకేంద్రంలో పర్యటించి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో మాట్లాడారు. మంథని నియోజకవర్గానికి చెందిన ప్రతి సాధారణ కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని, ప్రతిపక్ష నేతలు ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. కాటారానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ జక్కు శ్రావణ్‌ను హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారని తెలిసి వెంటనే అతన్ని బెయిల్‌పై బయటకు తీసుకవచ్చి మరోసారి కార్యకర్తలకు కనురెప్ప అని నిరూపించుకున్నామన్నారు. ఈ సందర్భంగా శనివారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, శైలజ దంపతులు కాటారానికి రాగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పటాకులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. నియోజకవర్గ ప్రజలతోపాటు పార్టీలోని ప్రతి కార్యకర్తకు పుట్ట మధు రక్షణ కవచంగా ఉండటం మా అదృష్టమన్నారు. సోషల్ మీడియా వారియర్ అరెస్టు సమాచారం తెలుసుకొని వెంటనే స్పందించి అతడిని కాపాడినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జక్కు శ్రావణ్‌ను పలువురు బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నేత జక్కు రాకేశ్, నాయకులు పంతకాని సడువలి, రమణ, తైనేని సతీశ్, రాజేంద్రచారి, రామిళ్ల రాజబాపు, శ్రీలక్ష్మిచౌదరి, జక్కు శ్రావణ్, తోట రాంచందర్, వెంకటస్వామి, మహేందర్ పాల్గొన్నారు.

కేబుల్ టీవీ, ఇంటర్‌నెట్ ఆపరేటర్లు స్తంభాలు వేసుకోవాలి

భూపాలపల్లి రూరల్, మే 31 : కేబుల్ టీవీ, ఇంటర్‌నెట్ ఆపరేటర్స్ ప్రత్యేకంగా స్తంభాలు స్థాపించుకొని వైర్లు వేసుకోవాలని భూపాలపల్లి జిల్లా సూపరింటెండింగ్ ఇంజినీర్ బీ మల్చూర్ నాయక్ అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లాలోని కేబుల్ టీవీ ఆపరేటర్స్, ఇంటర్‌నెట్ వ్యాపారులతో భూపాలపల్లి జిల్లా సూపరింటెండింగ్ ఇంజినీర్ బీ మల్చూర్‌నాయక్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేబుల్ టీవీ వైర్లు, వివిధ కంపెనీల ఇంటర్‌నెట్ వైర్లు విద్యుత్ స్తంభాలపై అస్తవ్యస్తంగా తగిలించడం వలన మరమ్మతులు చేసే సమయంలో సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. తప్పని పరిస్థితుల్లో విద్యుత్‌శాఖకు సంబంధించిన పోల్‌కు వైర్లు అమర్చితే అర్బన్ ప్రాంతంలో రూ. 20, రూరల్ ప్రాంతంలో రూ.15 చొప్పున పెనాల్టీ విధిస్తామని తెలిపారు. సమావేశంలో భూపాలపల్లి విద్యుత్‌శాఖ డీఈ పాపిరెడ్డి, ఏడీ ఈ నాగరాజు, భూపాలపల్లి జిల్లాలోని కేబుల్, ఇంటర్‌నెట్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల షెడ్యూల్

భూపాలపల్లి రూరల్, మే 31 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జూన్ 2వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల షెడ్యూల్‌ను కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేడుకల కోసం జిల్లాకు తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య ముఖ్య అతిథిగా హాజరవుతారు. జూన్ 2న ఉదయం 9.35 గంటలకు అమరవీరుల స్థూపం వద్దకు చేరుకొని నివాళులర్పిస్తారని, అనంతరం 9.59 గంటలకు కలెక్టరేట్‌కు చేరుకొని గౌరవ వందనం స్వీకరిస్తారు. 10గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రసంగిసారు. ఉదయం 10.55వరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, 10.15గంటలకు అధికారులకు టీపార్టీ ఉంటుందని, అనంతరం కార్యక్రమం ముగింపు అవుతుందని కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-337056

PLOT FOR SALE

★Hnk గోపాలపూర్ భద్రకాళి కాలనీ రోడ్ నెంబర్ 2 లో ఈస్ట్ ఫేసింగ్ 300 స్క్వేర్ యార్డ్స్ 30 ఫీట్ల రోడ్డు మంచి వాస్తు క్లియర్ టైటిల్ గల ప్లాటు అమ్మబడును No Brokers cont : 8790501225 and 99499 12347.
NTW-337079

★ మడికొండ to రాంపూర్ HYD హైవే కపిల్‌పుడ్స్ ఎదురుగా 1210 గజాల రిజిష్టర్డ్ మరియు నాలా కన్వర్షేషన్ గల ప్లాటు అమ్మబడును. సంప్ర: 9346434041.
NTW-4105

కిరాయికి ఇవ్వబడును

★ వరంగల్ శివనగర్ (పద్మశాలి కళ్యాణ మండపం దగ్గర 2 పోర్షన్ (2 బెడ్ రూమ్‌లు+కిచెన్+హా) ఇల్లు కిరాయికి ఇవ్వబడును. విశాలమైన ప్లేస్ కూడా కలిగి ఉన్నది. సంప్ర: సెల్: 9492180497.
NTW-000

WATER PROOFING

★శ్రీ వెంకటేశ్వర వాటర్ ప్రూఫింగ్: వాటర్ లీకేజీ టెక్నిషియన్ నిర్ధారించి చేయబడును. ఓల్డ్ & న్యూ బిల్డింగ్ సొల్యూషన్స్- SS కన్స్ట్రక్షన్స్, Wgl.ప్రో, శ్రీకాంత్ 9014012652.
NTW-336940

WANTED

★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

WANTED

★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

FINANCE

★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565